

నవభూమి

తెలంగాణ

అనుబంధం

11 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# అన్నతమ్ముళ్లు,అల్లుడు, అదానీ కోసమే అరాచకం

- కోట్లాది రూపాయల విలువైన భూమిని తన వాళ్లకు దోచిపెడుతున్నారు
- బీఆర్ఎస్‌నేత కె.తారకరామారావు




**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి–** అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ రెడ్డి అరాచకాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ఆరోపించారు. తన మనుషులకు వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచిపెట్టడానికే లగచర్ల రైతులపై అక్రమకేసులు బనాయించారని విమర్శించారు. ఇవాళ కొడంగల్ లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటీ పెట్టిండన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టుగా హామీలను అమలుచేస్తున్నానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పట్నం నరేందర్ రెడ్డిపై పోటీ చేస్తే కొడంగల్ ప్రజలే తీర్పు చెపుతారన్నారు. 50 వేల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు.

**కేటీఆర్ కామెంట్స్**

కౌరవరాజు దుర్యోధనుడు లాగా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారు. సంవత్సర కాలంగా లగచర్ల ,కొడంగల్ లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుంది. 14 నెల పదవీకాలంలో రైతులు ,మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్ రెడ్డి ఒక పని కూడా చేయలేదు. అనుముల అన్నదమ్ముల కోసం,అల్లుడి కోసం, ఆదానికోసం, బామ్మర్దుల కోసం ,ఆయన కుటుంబ సభ్యులకు వందల వేల కోట్లు దోచిపెట్టడానికి కొడంగల్ భూములు ధారా దత్తం చేయడానికి రేవంత్ రెడ్డి బ్రహ్మాండంగా పనిచేస్తున్నాడు. కొడంగల్ నియోజకవర్గం లో తొండలు కూడా గుడ్లు పెట్టవని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పిండు. కానీ ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలతో కొడంగల్ నియోజకవర్గం కళకళాలాడుతుంది. అల్లునికి కట్నం కింద లగచర్ల భూములు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సూటి పెట్టిండు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారు అలాంటి వాళ్లను ఢిల్లీ వెళ్లి న్యాయం కోసం అడిగేలా రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరించాడు. అదాని కంపెనీకి, అల్లుడి ఫార్మ కంపెనీకి భూములు గుంజుకోవడానికి రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. ఎకరం 60 – 70 లక్షలు విలువ చేసే భూములకు 10 లక్షలు పరిహారం ఇవ్వడం ఏంటని అడిగినందుకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు బనాయించారు. కాంగ్రెస్, బిజెపి నాయకులను వదిలేసి కేవలం బీఆర్ఎస్ నేతలపైనే అక్రమంగా రేవంత్ ప్రభుత్వం కేసులు పెట్టింది. కొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు పోయిండు. అర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడు. లగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసింది. బంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగింది. తన బిడ్డకు పేరు పెట్టమని జ్యోతి అడగడంతో.. భూ పోరాటంలో పుట్టింది కాబట్టి ఆమెకు భూమి పేరు పెట్టాను. కొడంగల్ రైతుల భూ పోరాటానికి బిఆర్ఎస్ అండగా నిలబడింది.వచ్చే ఎన్నికల్లో కొడంగల్ ఆడబిడ్డలు రేవంత్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడిస్తారు. ఎప్పుడు ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని కొడంగల్ తో పాటు తెలంగాణ మొత్తం ఎదురుచూస్తుంది. అన్ని హామీలు అమలు చేస్తున్నా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. పట్నం నరేందర్ రెడ్డి ప్రచారం కూడా చేయడు ఇంట్లోనే ఉంటాడు. అయినా సరే ఆయనకు 50 వేల మెజారిటీకి ఒక్క ఓటు తక్కువ వచ్చిన నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా అడ్డి మారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. రేషం లేని బతుకు రేవంత్ రెడ్డిది. లంకె బిందెలు ఉన్నాయి అనుకుని అడ్డమైన హామీలు ఇచ్చానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు. రైతు రుణమాఫీ కి ఇచ్చే నిధుల విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం గోల్మాల్ చేసింది. మొత్తం రుణమాఫీకి 49,500 కోట్ల రూపాయలు అవసరమైతే కేవలం 11 వేల కోట్లు మాత్రమే ఇచ్చి ప్రభుత్వం గప్పాలు కొట్టుకుంటుంది. చారాన మందం కూడా రుణమాఫీ కాలేదు. తులం బంగారం ఇయ్యలేదు. స్కూటీ లేదు రుణమాఫీ చెయ్యలేదు. కెసిఆర్ 12సార్లు రైతుబంధు ఇచ్చిండు. 73000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో కెసిఆర్ వేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా రైతుబంధు కోసం 7600 కోట్ల రూపాయలను జమచేసి కెసిఆర్ పెట్టారు. రైతుబంధును వేయనీయద్దని ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేయడంతో బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ చెప్పిండని రైతుబంధు వేయకుండా ఆపిండు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయించు కోవడానికి నాలుగు నెలలు ఆపి రైతుబంధు పేరిట నోట్లు రైతుల ఖాతాల్లో రేవంత్ రెడ్డి వేసిండు. తెలంగాణ రైతులకు ఎకరానికి 17,500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయాయి అంటే రేవంత్ రెడ్డి రైతుబంధు వెయ్యడు. రైతు భరోసా కింద 15000 ఇస్తానని 12000 ఇస్తున్న రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. పట్నం నరేందర్ రెడ్డి రైతుల కోసం,బంజారా అన్నదమ్ముల కోసం జైలుకు పోతే రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలను కొంటూ 50 లక్షల రూపాయలతో అడ్డంగా దొరికిండు. నేను చెప్పే మాటలు నిజం కాదు అని నిరూపించాలనుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి మళ్ళీ ఎన్నికలకు పోవాలి. రేవంత్ రెడ్డి పై పట్నం నరేందర్ రెడ్డి పోటీ చేస్తారు. ఎవరు గెలుస్తారో కొడంగల్ ప్రజలే నిర్ణయిస్తారు. నాయి బ్రాహ్మణులు, రజకులకు కేసీఆర్ గారు 200 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇచ్చారు.. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి వాళ్లను డబ్బులు కట్టమని వేధిస్తున్నాడు. వాళ్లంతా కేసిఆర్ ని కలిసి మొరపెట్టుకుంటున్నారు. రుణమాఫీ 100కు 100% జరిగిందని ఏ ఊర్లోనైనా రైతులు చెప్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని నేను రేవంత్ రెడ్డికి చాలెంజ్ చేశాను. కల్వకుర్తి పక్కన వెల్దండలో తన కున్న సొంత భూముల్లో రేవంత్ రెడ్డి ఫార్మ కంపెనీలు పెట్టాలి. ప్రభుత్వం ఇచ్చే 20 లక్షలకు టిఆర్ఎస్ పార్టీ తరఫున ఇంకో ఐదు లక్షలు కలిపి ఇస్తాము వాటిని తీసుకొని రేవంత్ రెడ్డి తన సొంత భూముల్లో ఫార్మ కంపెనీని పెట్టాలి.అదాని కోసం, అనుముల అన్నదమ్ముల కోసం కొడంగల్ ను ఇష్టం వచ్చినట్టు వాడుకుంటానంటే ఒప్పుకునేది లేదు. నీ అయ్యా మీ తాత జాగిరి కాదు. కెసిఆర్ ఉన్నంతకాలం తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగితే గద్దల్లా వాలి పోరాడుతాం. దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతాం. 4350 కోట్ల రూపాయలతో కొడంగల్ కు నీళ్లు తెస్తానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు కానీ కాంట్రాక్టర్లకు ఆయన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం అయితే కాదు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 1,53,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే సౌలత్ ని కేసీఆర్ గారు చేశారు 90% పనులు పూర్తయ్యాయి 10% పనులు పూర్తయితే ప్రజలకు నీళ్లు వస్తాయి

# మాజీ మల్లారెడ్డి భూకబ్జా చేశారు..

- మైసమ్మ గూడెంలో మల్లారెడ్డి యునివర్సిటీలో మాజీ మంత్రి , ఎమ్మెల్యే మల్లారెడ్డి 7ఎకరాల భూమి కబ్జా: బాధితులు ఆరోపణ
- కోర్టు ఉత్తర్వుల మేరకుమైసమ్మగూడలోని మల్లారెడ్డి యునివర్సిటీలో సర్వే నిర్వహించిన మేడ్చల్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది
- తమ భూమిలో మల్లారెడ్డి యునివర్సిటీ నిర్మించారని బాధితులు బహదూర్ పల్లికి చెందిన పిట్ల యాదగిరి, పిట్ల సత్తెమ్మ వంశపారంపర్యంగా వచ్చిన భూమిని చామకూర మల్లారెడ్డి కబ్జా చేశారని కోర్టులో పిటిషన్





**మేడ్చల్ –నవభూమి బ్యూరో–** మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ మల్లారెడ్డి యూనివర్సిటీలో మేడ్చల్ రెవెన్యూ అధికారుల సర్వే నిర్వహించారు.పూర్తి చేసి రిపోర్టు ను, అడ్వకేట్ కమీషనర్ అందజేస్తామని తెలిపారు, సర్వే నంబర్ 641,642,643,644,641 AA లో మొత్తంగా 7 ఎకరాల భూమిని కబ్జా చేసి మల్లారెడ్డి యూనివర్సిటీ నిర్మించాడని కోర్టుకు వెళ్ళారు బహదూర్ పల్లి గ్రామానికి చెందిన పిట్ల యాదగిరి, పిట్ల సత్తెమ్మ. తమకు వంశ పారపర్యంగా వస్తున్న భూమిని చామకూర మల్లారెడ్డి,అధికారం అడ్డు పెట్టుకొని కబ్జా చేశాడని, తమకు న్యాయం కావాలని 2014 నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్నామని ఆరోపించారు. ఫిబ్రవరి 2వ తారీకు కోర్టు ఉత్తర్వుల ప్రకారం భూమిని సర్వే చేయాలని,మల్లారెడ్డి యూనివర్శిటీలోని భూమి కబ్జాకు గురైందా లేదా అనేది సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులను కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో సోమవారం మల్లారెడ్డి యూనివర్సిటీకి చేరుకున్న మేడ్చల్ మండల రెవెన్యూ సిబ్బంది,సర్వే పూర్తి చేసి రిపోర్టును అడ్వకేట్ కమిషనర్ అందజేస్తామని తెలిపారు.అయితే సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను మొదట కళాశాలలోనికిఅనుమతించకుండాసిబ్బంది ఇబ్బందులకు గురి చేశారు .తర్వాత మల్లారెడ్డి యూనివర్సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి రెవెన్యూ అధికారుల తో కలిసి వెళ్ళి సర్వే పూర్తి చేశారు.పిట్టల యాదగిరి కోర్టు ను ఆశ్రయించారు.

# హైడ్రాకు మరో కీలక బాధ్యత అప్పగించిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, నవభూమి ప్రతినిధి–** తెలంగాణలో ఇసుక తవ్వకాలు, రవాణాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా ఉన్నతాధికారులకు సోమవారం హైదరాబాద్‌లో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా పటిష్టమైన చర్యలకు ఉపక్రమించాలని చెప్పారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇసుక రీచ్‌ల వద్ద తరచూ తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.వీటిని జిల్లాల వారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలన్నారు

# వరి క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాఖ అధికారులు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 10 (నవభూమి):** భీమారం మండలం లోని కొత్తపల్లి గ్రామం లోని వరి క్షేత్రాలను వ్యవసాయ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో కాండం తోలుచు పురుగు ఉధృతిని మరియు కొన్ని పొలాల్లో చౌడు కూడా గమనించడం జరిగింది అని అన్నారు. కాండం తోలుచు పురుగు నివారణకి లాండ సైహలోత్రిన్ మరియు క్లోరంతేనిప్రోలు 100మి, లి లేదా ఫ్లూబెండమైడ్ 40 గ్రామ్ లేదా కార్ టాప్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 75 పర్సంట్ ఎస్ జి 200 గ్రామ్స్, లేదా క్లోరంతేనిప్రోలు 0.4 పర్సెంట్ గుళికలు 4కేజీ ఎకరానికి వేసి నివారించుకోవచ్చు అని తెలిపారు. మరియు చౌడు నివారణకు లిక్విడ్ సల్ఫర్ 40 పర్సెంట్ ఎస్సీ లేదా లిక్విడ్ సల్ఫర్ 56.6 పర్సెంట్ ఎస్సీ ని 10 కిలోల ఇసుకలో కలిపి ఒక ఎకరం పొలంలో పల్చగా నీళ్లు పెట్టి చల్లి మూడు రోజులు నీళ్లు ఎటు వెళ్లకుండా చూసినట్టయితే చౌడును చాలా వరకు నివారించవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్,ఏఈఓ అరుణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 10 (నవభూమి):** భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరెపల్లి గ్రామం లో ఘనంగా పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోడేటి రవి, మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఆరెపల్లి తాజా మాజీ సర్పంచ్ అనపర్తి రమేష్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ దాసరి సంపత్, సీనియర్ నాయకులు వేల్పుల శ్రీనివాస్, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ దుర్గం మల్లేష్, ఉస్కుమల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, దాసరి మాంతయ్య, సృజన్, ఫక్రుద్దీన్, దాసరి ప్రకాష్, బోయిని శ్రీను, పోతాం సమ్మయ్య, వెంకటేష్, జాడి రాజు, మామిడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేనున్నా బిఆర్ఎస్ పార్టీ ఉంది

■ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







**రాయపర్తి ఫిబ్రవరి 10 (నవభూమి):** రాయపర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యక్రమం లో ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా అబద్ధాలతోనే కాలం వెలదీస్తుంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పిటిసి స్థానాలు ఆరు మండలాల్లో మన పార్టీ గెలవబోతున్నది. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డులు ఎటు పోయినాయి. 420 అమలు మీకు 420 కింద పోయినట్టేనా. స్థానిక ఎన్నికలు వస్తున్నాయని గ్రామ సభలు పెట్టి గ్రామాల్లో అలుజడలు సృష్టిస్తున్నారు..

ఇన్ని రోజులు చేసినా సర్వేలు. ఉత్తవైన ఇదేనా ప్రజాపాలన. ఇప్పుడు స్థానిక ఎలక్షన్లు ఉన్నాయని లీడర్ లకు గాళం వేసి జాయినింగ్ చేస్తున్నారు. పోయేది బ్లాక్మెయిల్ రాజకీయాలు చేసే వ్యక్తులే తప్ప అసలు అయిన కార్యకర్తలు ఎవలు పోవట్లేదు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేనున్నా మన పార్టీ ఉంది. ఇలాంటి వాళ్లు పోయినంతమాత్రాన మనకు పోయేది ఏమీ లేదు. ఇలాంటి బ్రోకర్ గాళ్ళు చేయబట్టి కిందిస్థాయి కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు ఈ మండలంలో ఇలాంటి రంగులు మార్చే వ్యక్తులు పోవడం వల్ల ఇంకా నికార్సయిన కార్యకర్తలు అనేకమంది కార్యకర్తలు ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు , జిల్లా పార్టీ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి పల్లా సుందర్ రామ్ రెడ్డి రంగు కుమార్, అనిమిరెడ్డి గారే నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# సాయిబాబా 10వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**చేగుంట 10 ఫిబ్రవరి నవభూమి-** దేవాలయాల అభివృద్ధితో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడి ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కర్నాల్ పల్లి గ్రామంలోని శ్రీ సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని సాదరంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ%ా% బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దేవాలయాల అభివృద్ధి విశేషంగా జరిగిందని పేర్కొన్నారు. అన్ని కులాల, అన్ని మతాల దేవుళ్లను సమదృష్టితో చూసిన నాయకుడు మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. ఈ వార్షికోత్సవ వేడుక కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వెంట ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ ఒంటరి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ పట్నం తనీషా,ఆలయ కమిటీ నాయకులు బాల్రెడ్డి, తుమ్మ యాదగిరి, ఈమ్మడి లక్ష్మణ్, యాదిరెడ్డి, రాంరెడ్డి, పార్టీ నాయకులు రాజిరెడ్డి, ఎర్ర యాదగిరి, లక్ష్మీనారాయణ, జర్నల్ సింగ్ తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్-నవభూమి-** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ 36వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణ తన తాత వెంకటస్వామి,తండ్రి వివేక్ అడుగుజాడల్లో నడుస్తూ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని అన్నారు. ఎంపీ వంశీ విశాఖ ట్రస్ట్ ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పలు సామజిక సేవ కార్యక్రమాలను ఉచితంగా చేయిస్తూ సమాజ శ్రేయస్సు కు కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా సహాయం చేస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ చైర్ పర్సన్ జంగం కళ, నాయకులు గోపు రాజం, గోపతి బానేశ్, పలిగిరి కనకరాజు , మారపల్లి రాజయ్య , అఫ్జల్ లాడెన్ , సంగ రవి ,బత్తుల వేణు, అమృత కుమారస్వామి , కట్లా రమేష్ , రామస్వామి , అక్కల లచ్చయ్య



, కుర్మా మహేందర్ , బోద్దుల ప్రేమ్ సాగర్ , మిసా కుమార్ , వెంకట్ రెడ్డి , మల్లేష్ ,నగేష్, మహిళ నాయకురాలు సునీత ,శారద , పుష్ప , సృజన తదితరులు పాల్గొన్నారు

# రాయపర్తి మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరిక

■ గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలోకి స్వాగతించిన- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అజహార్ ఉద్దీన్







**రాయపర్తి ఫిబ్రవరి 10( నవభూమి ):** పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఉష సుధీర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు ఆకుల సురేందర్ రావు మరియు మైనార్టీ నాయకులు ఎండి నయం మరియు  మరియు టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సుభాష్ రాధిక రెడ్డి, పోగులకొండ వేణు, కుంట వినోద ప్రభాకర్ ,బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక గాంధీభవన్‌లో మాజీ పార్లమెంట్ సభ్యులు టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహాజరుద్దీన్, పాలకుర్తి ఎమ్మెల్యే  యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో జరిగింది. టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ క్రికెటర్ అజహార్వద్దిన్ మరియు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి  ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో బిల్లా సుధీర్ రెడ్డి మరియు రైతు కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు సుభాష్ రాధిక రెడ్డి ,మరియు ఎండి నయం,పోగులకొండ వేణు మహేష్ రాజు , కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి  మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో అవినీతి కి మారుపేరుగా నిలిచిందని, మాజీ మంత్రి ప్రజలను మోసం చేస్తూ తిరుగుతున్నారని, నమ్మిన నాయకులను వెనుక నుండి దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి  మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో అందరితో కలిసి పార్టీ కోసం కష్టపడతానని అన్నారు.

ఈ సందర్భంగా టి పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహాజరుద్దీన్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, ఎండి నయీమ్ ,సుభాష్ రాధిక రెడ్డి ,వినోద కుంట ,రాజు, మహేష్ మనన్, పోగులకొండ వేణు వంటి నాయకుల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు. కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేసి పార్టీ ని మరింత ముందుకు తీసుకపోవలని అన్నారు..

పార్టీ లో కష్టపడ్డవారికి తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు, పాలకుర్తి ప్రజలకు మా కుటుంబం అండగా ఉంటుంది అని తెలిపారు, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి గట్టిగా దెబ్బతీయలని అన్నారు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు..

ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీ అవినీతి, అక్రమాలకు కేంద్రంగా మారిందని, ప్రజలు విస్మరించిన  దయాకర్ రావు తీరు మరట్లేదు అని అన్నారు, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఉన్నారని తెలిపారు, సుధీర్ రెడ్డి, సురేందర్ రావు, వంటి నాయకుల చేరికతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని తెలిపారు. పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పిస్తాం అని అన్నారు..

మా గెలుపుకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కాపాడుకుంటాం అని, కొత్తగా చేరిన వారికి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపాలని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంలో విజయఢంకా మోగించాలని అన్నారుఈ కార్యక్రమంలో అమ్యా నాయక్ ఈదులకంటి రవీందర్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,ఎమ్డి అప్రోస్ ,ఎండి ఫెరోస్, ఎస్ కే రఫీక్ ,ఎండి మహమూద్, ఎండి రఫీక్ ,ఎండి షకిల్ ,ఎండి మనన్ ఎండి సలీం సిహెచ్ రవి ఎండి అజహరుద్దీన్ కి,షన్ నాయక్ రత్నాకర్, కుంట మధు, పెద్ద గోని వరప్రసాద్ కుంట రాజు మరియు ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మిడియ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల కార్యాలయాల బాట, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించిన పొనకల్ విద్యార్థులు









**జన్నారం, నవభూమి :-** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పొనకల్ విద్యార్థులు వారి పాఠ్యాంశ అభ్యసనలో భాగంగా  మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం సందర్శించారు. ఉన్నతాధికారులు సైతం చిన్నారులకు దగ్గరుండి కార్యాలయాలకు ఆహ్వానం పలికారు. కార్యాలయాలలో విద్యార్థులు కలియతిరిగారు. కార్యాలయాలను ఆసక్తిగా గమనించారు, తెలియని విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్సై రాజవర్ధన్, ఫైర్ స్టేషన్ లో ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్, సబ్ స్టేషన్లో ఎ.ఈ లచ్చయ్య, తహశీల్దార్ కార్యాలయంలో డి.టి రామ్మోహన్, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో ఉమర్ షరీఫ్, మార్కెట్ యార్డు సిబ్బంది  వారి కార్యాలయాలు నిర్వహించే విధులను, అధికారుల బాధ్యతలను  విద్యార్థులకు తెలియజెప్పారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు కే.శ్రీకాంత్, బి.వనిత ఉన్నారు. సహకరించిన అధికారులకు హెచ్.ఎం కే.రాజేశం కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ముడుగు ప్రవీణ్



**జన్నారం, నవభూమి :-** మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందన్నయ్య నగర్ కాలనీకి చెందిన బానావత్ కుశాల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతనికి దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కోరారు. సోమవారం వారి కుటుంబానికి రూ.3000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తాను ఆనారోగ్యం కారణంగా పని చేయలేకపోతున్నానని తన కుటుంబాన్ని ఆదుకోవాలని భాదితుడు కోరారు

# అనారోగ్య సమస్యలు భరించలేక వృద్ధుడి ఆత్మహత్య



**చేగుంట ఫిబ్రవరి 10 నవభూమి-** అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చెరువులో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కర్నాల్ పల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమారుడు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాల్ పల్లి గ్రామానికి చెందిన కొప్పులపల్లి బాలయ్య (79) గత కొన్ని సంవత్సరాల నుండి దగ్గు,దమ్ము తో బాధపడుతూ వివిధ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నాడు. దగ్గు, దమ్ము, జబ్బు నయం కాకపోవడంతో దిగులు పడుతున్న బాలయ్య ఈనెల 9వ తేదీ ఆదివారం మధ్యాహ్నం పొలం వద్దకు వెళుతున్నానని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి వరకు రాకపోవడంతో చుట్టుపక్కల వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం స్థానిక చెరువు కట్ట వద్ద బాలయ్యకు సంబంధించిన చెప్పులు, టవల్, చేతి కర్ర లభించడంతో చెరువులో ఆచూకీ కోసం వెతకగా బాలయ్య మృతదేహం లభించింది. మృతుడు బాలయ్య కుమారుడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ఏరియా ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు

# రవీంద్రభారతిలో టాలెంట్ టెస్ట్: భాస్కర విద్యార్థుల ప్రతిభ

**ఎర్రుపాలెం, నవభూమి,ఫిబ్రవరి 10**: అక్షర నిర్మాణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జీకే టాలెంట్ టెస్ట్ మరియు స్పెల్బీ పరీక్షలలో మండల పరిధిలోని మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను రాష్ట్ర స్థాయి అవార్డులను పొందారని కరస్పాండెంట్ బి సూర్యనారాయణ డైరెక్టర్ వెంకటేశ్వరావు తెలిపారు. టాలెంట్ టెస్ట్లో సీనియర్స్ విభాగంలో పాల్గొని బహుమతి పొందిన వేముల కొండ వెంకట కృష్ణ,పింగళి భువనేశ్వర్ రెడ్డి, బయలుపాటి అజయ్ కుమార్, చీరాల నిషాంత్ జూనియర్స్ విభాగంలో ఎస్ కే ఆసిఫ్,బొగ్గుల అశ్విత రెడ్డి,శీలం గౌరీ ప్రియ వేపూరి ప్రణీత ఉత్తమ స్థానంలో నిలిచారన్నారు.ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కవి,గాయకుడు జయరాజు,ప్రముఖ రచయిత తెలంగాణ అవార్డు యశ్పాల్ చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులు తీసుకున్నారు.హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఈ అవార్డు ఫంక్షన్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థ లను శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ భట్లపెనుమర్తి సూర్య నారాయణ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ప్రిన్సిపల్ వైస్ శ్రీదేవి,ఇబ్రహీం,తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇనుగుర్తి విద్యార్థి వర్ధోలు కార్తీక్‌కు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్



**మహబూబాబాబాద్ ఫిబ్రవరి 10, నవభూమి:** ఇనుగుర్తి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వర్ధోలు కార్తీక్ ప్రతిభను చాటాడు. 2025 ఫిబ్రవరి 8న విడుదలైన జాతీయ స్థాయి నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ఎస్) ఫలితాల్లో అర్హత సాధించి తన కుటుంబానికి, పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ ప్రతిష్ఠాత్మక స్కాలర్‌షిప్ ద్వారా వర్ధోలు కార్తీక్ కు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ?12,000 ఆర్థిక సహాయం అందనుంది.

వర్ధోలు కార్తీక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపరాణి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్తీక్‌కు లభించిన ఈ స్కాలర్‌షిప్ అతని కృషికి మంచి గుర్తింపు. ఇది మా పాఠశాలకు గర్వకారణమని, విద్యార్థులు చదువులో మెరుగై, ఉన్నత స్థాయికి ఎదగాలని, మిగతా విద్యార్థులు కూడా కార్తీక్‌ను ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

కార్తీక్‌ను తల్లిదండ్రులు సంతోషంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా కుమారుడు విద్యలో ఇంతటి ఘనత సాధించడం గర్వంగా ఉందని, ఇలాంటి అవకాశాలు మరెంతో మంది విద్యార్థులకు అందేలా ప్రోత్సహించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్తీక్‌ను అభినందిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇది గొప్ప అవకాశమని, మిగతా విద్యార్థులు కూడా ఇదే మార్గంలో కృషి చేయాలని సూచించారు

# మల్క కొమురయ్య ఎమ్మెల్సీ నామినేషన్‌కు బయలుదేరిన తపాస్ నాయకులు



**చేగుంట 10 ఫిబ్రవరి నవభూమి-** తపస్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య నామినేషన్ కు బయలుదేరిన తపస్ మెదక్ జిల్లా నాయకులు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తపస్ ఎప్పుడు ముందుందని, తపస్ బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు చల్లా లక్ష్మణ్, చక్రవర్తి,వెంకట స్వామి, గోపాల్,సురేందర్, వెంకటేష్, స్వామి, సంతోష్,ప్రవీణ్ పాల్గొన్నారు

# అవకాశం వస్తే జడ్పీటిసిగా పోటీ

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తేజావత్ భరత్ నాయక్

**జన్నారం, నవభూమి:-** త్వరలో జరగబోయే మండల జడ్పీటిసి స్థానానికి రిజర్వేషన్ కలిసి వస్తే పోటీ చేసే ఉద్దేశం ఉందని ఆ పార్టీ సీనియర్ నాయకులు తేజావత్ భారత్ సోమవారం తెలిపారు. ఆయన తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారునిగా పనిచేశారు. పార్టీలో పని చేస్తూ వివిధ పదవులు చేపట్టి పార్టీ కోసం కష్టపడ్డారు. అవకాశం ఇస్తే మండల ప్రజలకు సేవ చేస్తానంటున్నారు. ప్రజలు ఆదరించాలని కోరుతున్నారు.



# కార్పొరేట్ మ్యాన్ కామన్ మ్యాన్ మధ్య జరుగుతున్న పోటీ

- విద్యా విధానంలో మార్పుల కోసం ప్రయత్నం
- 8 నెలలుగా నాలుగు ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా విస్తృత ప్రచారం
- అనేక సమస్యలపై పోరాటం
- పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి గతంలో ఎమ్మెల్సీ పోటీకి దూరంగా ఉన్నా
- బతుకు మారాలన్నా మెతుకు దొరకాలి అన్న చదువు చక్కగా ఉండాలి












**జన్నారం,నవభూమి:-** గత 30 సంవత్సరాలుగా విద్యార్థుల సమస్యల భవిష్యత్తు కోసం పోరాటాలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగుల సంరక్షణ చట్టం హెల్త్ కార్డులు విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ తదితర వాటిపై నిరంతరం దృష్టి సారిస్తూ చదువు సక్కగుంటేనే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వాటికోసం కృషి చేయడమే ధ్యేయంగా పట్టు వదలని విక్రమార్కుడిలా నిరంతరం పనిచేస్తున్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం ఆర్థిక సహాయ సహకారాలు సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించిన యాదగిరి శేఖర్ రావు ప్రస్తుతానికి పట్టభద్రుల ఉమ్మడి కరీంనగర్, మెదక్,నిజాంబాద్, అదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కార్పొరేట్ మ్యాన్కు కామన్ మ్యాన్ కు మధ్య జరుగుతున్న పోటీ అని నిరుద్యోగులు అందరూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. గతంలో ఐదు సంవత్సరాల క్రితం ఎమ్మెల్సీగా విస్తృత ప్రచారం కల్పించి చివరి క్షణంలో పార్టీ పెద్దల సూచన మేరకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఎమ్మెల్సీగా పోటీకి విరమించుకొని పార్టీ అభ్యర్థి విజయానికి ఎంతగానో దోహదం చేశారు. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికకు గత ఎనిమిది నెలల నుంచి నాలుగు ఉమ్మడి జిల్లాల్లో నిరుద్యోగులను కలుస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఆయన వెళ్లిన చోటల్లా ప్రజలు, నిరుద్యోగులు,పట్టబద్రులు, ఉద్యోగులు,మద్దతు తెలుపుతున్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు కార్పొరేట్ మ్యాన్ కామన్ మ్యాన్ మధ్య జరుగుతున్న ఎన్నికలు అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి విద్య వనరులను కార్పొరేట్ వ్యక్తులు దుర్వినియోగం చేస్తున్నారని విద్య పరంగా ఉన్నతంగా ఎదగాలని ప్రతి వ్యక్తికి తెలియజేస్తున్నారు. చదువు సక్కగుంటేనే యువకులు స్వయం ఉపాధి వైపు ఎదుగుతారని వారి భవిష్యత్తు కోసం పనిచేస్తానని తమను ఆదరించాలని కోరుతున్నారు. విద్య వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి కోసమే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని స్కిల్ డెవలప్మెంట్ ఫీజు రియంబర్స్మెంట్ తదితర వాటిపై కృషి చేస్తానని తెలుపుతున్నారు.

చదువు ఉద్యోగం స్వయం ఉపాధి వైపు యువత ఎదగాలి

పోరాటాలు కొత్త కాదు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే ఎమ్మెల్సీగా బరిలో రాజకీయపరంగా కాకుండా పట్టభద్రుల సమస్యలను నిరుద్యోగుల సమస్యలను ఉద్యోగులు ప్రభుత్వ ప్రైవేటు సమస్యల పరిష్కారం కోసం కృషి

సకల జనుల సమ్మె లో ప్రత్యేక రాష్ట్ర కోసం కీలక పాత్ర

ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రతి నెల జీతం సమాజానికి వినియోగం

విద్యా సంరక్షణ చట్టం కోసం కృషి

ప్రశ్నించే గొంతుకను పట్టం కట్టండి

కాంగ్రెస్ నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసింది కరోనా సమయంలో వేలాదిమందికి నిత్యవసర సరుకులు పంపిణీ

# ప్రభాత్‌నగర్‌లో సిపిఐ గ్రామ శాఖ మహాసభ

- పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ రూరల్ ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండల పరిధి లోని ప్రభాత్ నగర్ లోగల రేగు కృష్ణమూర్తి ఇంటి వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గ్రామ శాఖ మహాసభను సోమవారం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ కమ్యూనిస్టులు విశాల దృక్పథం కలిగి ఉంటారన్నారు. సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిందని, ఇప్పటి వరకు దేశంలో ఏ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర కలిగి లేదన్నారు. ప్రజలలో మమేకమై అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో 10 లక్షల ఎకరాలు భూస్వాముల భూములు పేదలకు పంచిపెట్టిందన్నారు. తర్వాత కాలంలో ఎత్తుగడల పేరుతో ఎర్రజెండా పార్టీలుగా కొన్ని సంస్థలు ఏర్పడినా అవి చివరకు ఒక్కటి కావాల్సిన అవసరం ఉందన్నారు. పేద ,మధ్యతరగతి ప్రజలుఅనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, వారి తరఫున పోరాడి సమస్యలు పరిష్కరించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందన్నారు. సభలో 15 మందితో నూతన శాఖ సభ్యులను ఎన్నుకొన్నారు. శాఖ కార్యదర్శిగా బోళ్ల ఉపేందర్ రెడ్డి సహాయ కార్యదర్శులు గా రేగు కృష్ణమూర్తి, గొనె క్రాంతి లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సభలో సిపిఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, శనిగారపు శ్రీనివాసరావు, ఆవుల సతీష్, వేల్పుల లింగయ్య, జి వెంకన్న, చారి, సోమ రామిరెడ్డి, తిరుమ రెడ్డి, నారాయణరెడ్డి, వడ్లకొండ అనిల్, రేగు హేమలత, బోళ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు



# మొద్దుల గూడెం పాఠశాల ఐదుగురు విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్




**మహబూబాబాద్, ఫిబ్రవరి 8 నవభూమి:** కురవి మండలం,మొద్దుల గూడెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గౌరవప్రదమైన గుర్తింపు లభించింది. 2025 ఫిబ్రవరి 8న విడుదలైన జాతీయ స్థాయి నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ఎస్) ఫలితాల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించారు.

అర్హత సాధించిన ఈ ప్రతిభావంతులైన విద్యార్థులు సి.హెచ్. ప్రణతి, టి. సహాన్, కె. సుధీర్, ఆర్. పల్లవి, బి. సోనియాలకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ?12,000 ఆర్థిక సహాయం అందనుంది.

విద్యార్థుల ఈ విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి , ఉపాధ్యాయులు బాలాస్టీ రమేష్ ,శ్రీరాములు, లత, సలీమ్, ఇందిరా, దీపికా, వీరన్న, రజిత, భాగ్యలక్ష్మి, విష్ణు, టి. రమేష్, బి. రమేష్, వెంకన్న, లక్ష్మి, సునీల్, అనిత రాణి, వీరయ్య తదితరులు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విజయం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ,ఈ స్కాలర్‌షిప్ పేద కుటుంబాల నుండి వచ్చే ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యను కొనసాగించేందుకు గొప్ప అవకాశమని అన్నారు.

# సోషల్ మీడియా ఆధ్వర్యంలో మెగా రక్తదానం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ లోని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసం లో సోమవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలను సోషల్ మీడియా వారియర్స్ ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల సేమియా,సికెల్ సెల్ వ్యాధిగ్రస్తులకు సోషల్ మీడియా వారియర్స్ సుమారు వంద మంది రక్త దానం చేశారు.అనంతరం వారియర్స్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కి, ఉపాధి కార్మికుల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి గడ్డం వంశి క్రిష్ణ కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

# పలు శుభకార్యలకు హాజరైన ఎమ్మెల్యే జారే

**ములకలపల్లి ఫిబ్రవరి 10 నవభూమి:** ములకలపల్లి మండలంలో పలు శుభకార్యలలో పాల్గొన్న అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ముందుగా చాపరాలపల్లి గ్రామంలో రామాలయంలో శంకుచక్రాల పునః ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, గుట్టగూడెం గ్రామంలో సున్నం రాజు కృష్ణవేణి దంపతుల కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# బాలానగర్ ఎస్సైగా లెనిన్ బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్ గౌడ్

### ఎస్సైని కలుసుకొని శాలువాతో సన్మానం



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలానగర్ మండల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన లెనిన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ తెలిపారు. సోమవారం ఈ మేరకు బాలనగర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై ను శాలువాతో సన్మానించి స్వాగతించినట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. పోలీసు శాఖకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని సుధాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంగం సభ్యులు కే. సుధాకర్ గౌడ్, లక్ష్మయ్య గౌడ్, కే. జంగయ్య గౌడ్, అంజయ్య గౌడ్, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

**కొత్తగూడెం ఫిబ్రవరి 10 నవభూమి ప్రతినిధి:** సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) డి. వేణుగోపాల్ ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు....**

లక్ష్మీదేవి పల్లి మండలం గట్టు మల్ల గ్రామపంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ కి చెందిన గిరిజన ప్రజలు గత 15 సంవత్సరాలుగా గంగమ్మ కాలనీలో నివాసముంటున్నామని, గట్టు మల్ల గ్రామానికి గంగమ్మ కాలనీకి మధ్య విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, తమ యొక్క పిల్లల ఆధార్ కార్డు జారీ చేయడానికి జనన ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సిందిగా అధికారులు సూచించారని, కానీ తమకు ఆ విషయం తెలియక ఇప్పటివరకు జనన ధ్రువీకర పత్రాలు తీసుకోలేదని కావున మా సమస్యను పరిష్కరించి తమ పిల్లలకు ఆధార్ ధ్రువీకరణ పత్రాలు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఈ ఈ ఎన్పీడీసీఎల్ మరియు డి సెక్షన్ సూపరిడెంట్ కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలీ లైన్ లో నివాసం ఉంటున్న పరిమళ్ళ సుదర్శన్ రావు %o/శీ% లేటు వీరయ్య తమ యొక్క ఇంటి పట్టా రెగ్యులైజేషన్ లో తమ యొక్క ఇంటి పూర్తి విస్తీర్ణం 128 చదరపు గజాలు కాగా 58.99 చదరపు గజాలు అని డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ పట్టా ఇచ్చినారని, కావున సవరణ చేసి డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం జగన్నాథపురం లో నివాసం ఉంటున్న బానోత్ లక్ష్మి %ఎ/శీ% లేటు బానోత్ ఈరు తన భర్త అనారోగ్యం కారణం చేత మరణించారని, వితంతువు అయిన తనకు కుటుంబ పోషణ భారంగా ఉందని తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కు అండర్స్ చేయడం జరిగింది. జూలూరుపాడు మండలం జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ ఎల్.ఎల్.బి తండ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మంచినీటి, విద్యుత్, ఫ్లోరింగ్ మరియు మరుగుదొడ్ల రిపేరు చేసి ఉన్నామని కానీ ఇప్పటివరకు పనులకు సంబంధించిన నిధులు మంజూరు కాలేదని కాంట్రాక్టర్ రాములు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం వివో ఐ టి డి ఏ కు ఎండార్స్ చేశారు

# రైతు భరోసాపై రైతుల ఎదురు చూపులు



**ఏరుపాలెం,నవభూమి, ఫిబ్రవరి 10 :** మండలంలో మొత్తం16,990 మంది రైతు బందుకు అర్హులైన రైతులు ఉన్నారు.ఒక ఎకరం వరకు ఉన్న రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన రైతు భరోసా పథకం ద్వారా మొదటి విడత పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో మామునూరు గ్రామాన్ని ఎంపిక చేసి అదేరోజు ఆ రెవెన్యూ పరిధిలోని అర ఎకరంలోపు రైతులకు బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశారు.మిగిలిన గ్రామాల్లో ఎకరం వరకు భూమి కలిగి ఉన్న రైతులకు రైతు భరోసా తాజాగా విడుదల చేయడంతో ఎకరం రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఒక్కో ఎకరానికి పది వేలు మాత్రమే అందించగా కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి ఎకరానికి 12 వేలు చొప్పున అందించే పథకానికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందించారు.దశలవారీగా అర ఎకరం నుండి ఎకరం,రెండు,ఆపైన ఉన్న రైతులందరికీ ప్రభుత్వం రైతుబంధు పథకం వర్తింప చేయనున్నడంతో మిగిలిన రైతులంతా ఆసక్తితో ఎదురుచూస్తూ ఉన్నారు.అన్ని గ్రామాల రైతులకు రైతు భరోసా ఎకరం వరకు విడుదల కావడంతో రైతులు సోమవారం బ్యాంకుల వద్ద బారులు తీరారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు

# జర్నలిస్ట్ నాగబాబు కుమారుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట టౌన్ ఫిబ్రవరి 10 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వెలుగు రిపోర్టర్ కురిశెట్టి నాగబాబు నాయుడు కుమారుడు చిరంజీవి ఇటీవల అగ్ని ప్రమాదానికి గురికాగా కాలు భాగం కొంతమేరకు కాలింది. చికిత్స నిమిత్తం ఇంటి దగ్గరే ఉంటుండగా సోమవారం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వారి గృహమును సందర్శించి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ శ్రీరామమూర్తి, మోహన్ రెడ్డి, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సంపూర్ణ, శ్రీరామమూర్తి, చరణ్ ,హరికృష్ణ, విలేకరులు కృష్ణారెడ్డి, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో సీపీఎం పార్టీ ప్రజా సంఘాలతో భారీ ఎత్తున ధర్నానిర్వ హించారు

**హైదరాబాద్, ఫిబ్రవరి10, నవభూమి ప్రతినిధి-** ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో సీపీఎం పార్టీ ప్రజా సంఘాల తో భారీ ఎత్తున ధర్నానిర్వ హించారు. ఆ ధర్నా లో వివి ధ ప్రజా సంఘాల తో పాటు తెలంగా ణ జానపద పరి రక్షణ జేఏసీ (సిని మా, సకల జాన పద కళలు, కళా కారుల సంక్షేమం) సంబంధించిన టీజేపీ జాక్ కళా కారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రం లోని వివిధ జానపద కళలు, కళాకారు ల సంక్షేమం కోసం 500 కోట్ల రూపా యల బడ్జెట్ కేటా యించి తెలంగాణ జానపద డవలప్ మెంట్ కార్పొరేష న్ ఏర్పాటుచేయాలని. ప్రతి కళా కారునికి పెన్షన్ ఇవ్వాలని, గృహ వసతి, బస్ పాస్..